## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో అరటి పండ్ల పంపిణీ

### నల్ల రాహుల్ పుట్టినరోజు సందర్భంగా





**జనగామ, జనవరి 10 (క్విక్ టుడే న్యూస్):**

నల్ల రాహుల్ నెల్లుట్ల బీఆర్ఎస్ నాయకుడు పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ మ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న నల్ల రాహుల్ కి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మీ మీ గ్రామస్థాయి పట్టణస్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామి కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నెల్లుట్ల 8వార్డ్ నెంబర్ నల్ల విల్సన్, కమలాకర్, దిలీప్ కర్ణ, తదితరులు పాల్గొన్నారుద

## అర్హులైన ప్రతి మైనార్టీకి స్వయం ఉపాది కొరకు ప్రభుత్వం

### తక్షణ ఆర్థిక సహాయం అందించాలి

### ఎండి అక్తర్, మైనార్టీ ఆవాజ్ జనగామ జిల్లా నాయకులు



**జనగామ, జనవరి 10 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆవాజ్ జనగాం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జాహెద బేగం అధ్యక్షత వహించగ ఆవాజ్ జనగాం జిల్లా కార్యదర్శి ఎండి అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా నాయకులు ఎండి అక్తర్ గారు మాట్లాడుతు అర్హులైన ప్రతి పేద మైనార్టీ కుటుంబాలకు జీవనోపాధి కింద కుట్టు మిషన్లు మరియు మైనార్టీ కార్పొరేషన్ నుండి అర్హులైన పెద ముస్లిం మైనారిటీలకు ఆర్థిక సహాయం అంధించాలని అన్నారు. ఓబిఎంఎంఎస్ ద్వారా రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ వెంటనే బ్యాంకు లింకేజ్ మరియు సిబిల్ స్కోర్ తొ సంబందం లేకుండా ఎటువంటి షరతులు విధించకుండా మైనారిటీ పేదలకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి అన్నారు. లేని పక్షాన మైనార్టీలను అందరినీ ఏకం చేసి ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇబ్రాహీం, అములు, ఫారహీన్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ ఉపాధి హామీ పధకం

### పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

### ధన్వంతి లకావత్ జనగామ డీసీసీ అధ్యక్షురాలు

**జనగామ, జనవరి 10 (క్విక్ టుడే న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ జయరాంజీ అనే పేరుతో తీసుకొస్తున్న పథకాన్ని వ్యతిరేకిస్తు జనగామ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులుఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శానికి టీపీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యా రుబిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారులేనియెడల అన్ని జిల్లాల ప్రజలను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుగతంలో కూడా రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల వ్యతిరేకతో ఉపసంహరించుకున్నట్లే ఉపాధి హామీ పథకం పేరు కూడా బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారుకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, అభిగౌడ్ , మైనార్టీ నాయకులు మహమ్మద్ జాఫర్ షరీఫ్, అజారుద్దీన్, మహమ్మద్ గౌస్ పలువురు ఉన్నారు

# మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

### అభివృద్ధి.. సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు

### -పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**పాలేరు జనవరి 10క్విక్ టుడే న్యూస్**



పాలేరు :..రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గారు శ్రీకారం చుట్టారు.

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ.. తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. ?సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని, ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు.

# గురుకుల బాలికలకు రోడ్డు భద్రతపై అవగాహన..

### భద్రాచలం ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య..


**పినపాక భద్రాచలం జనవరి10, (క్విక్ టు డే న్యూస్).**



మణుగూరు మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పినపాక బాలికల పాఠశాలలో, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు భద్రతల పై గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సరిత అధ్యక్షతన జరిగిన సదస్సుకు భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు కో--కరిక్యులర్ యాక్టివిటీస్ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, అదే విధంగా రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా ప్రస్తుతం పురుషులు మాత్రమే కాకుండా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లే వాహన డ్రైవర్లుగా ముందుకు వస్తున్నారని, అందువల్ల ప్రతి వాహన డ్రైవర్ తప్పనిసరిగా రోడ్డు పక్కన ఉన్న ట్రాఫిక్ బోర్డులు, సిగ్నల్స్ అర్థం తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన ఉండటం వల్ల పిల్లలు రోడ్డుపై నడిచేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తారని, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టం లేకుండా తమను తాము కాపాడుకోవచ్చని వివరించారు. అలాగే రోడ్డు ఆటస్థలం కాదని, రోడ్డుపై ఆటలాడకూడదని, ఒక వైపు నుంచి మరో వైపు దాటేటప్పుడు ఇరువైపులా చూసి వాహనాలు రాని సమయంలోనే దాటాలని కోరారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మద్యం లేదా నిద్ర మత్తులో వాహనం నడపడం, దూర ప్రయాణాల్లో విరామం తీసుకోకపోవడం, రోడ్డు మీద దృష్టి పెట్టకపోవడం వంటి అంశాలను వివరించారు. అతివేగంగా వాహనం నడిపితే బ్రేక్ వేసినా కంట్రోల్ కాక ప్రమాదాలు జరిగి, డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహన డ్రైవర్లకు నాణ్యమైన హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారికి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ప్రాణాలు కాపాడుతాయని పేర్కొంటూ,"అమ్మ జన్మనిస్తే -- హెల్మెట్, సీట్ బెల్ట్ పునర్జన్మనిస్తాయి" అని తెలిపారు. ఈసదస్సులో తెలుసుకున్న విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులు, సోదరులు, తోటి పిల్లలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సంఘం వెంకట పుల్లయ్య సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోఅసిస్టెంట్ ప్రిన్సిపాల్ జె. జయశ్రీ,ఉపాధ్యాయులు మమత, సుజాత, బి. జ్యోతి, కొమురమ్మ,నాన్--టీచింగ్ సిబ్బంది శ్రావణి, సరిత,మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్ సంక్రాంతి సంబరాలు



**జనగామ, జనవరి 10 (క్విక్ టుడే న్యూస్):**

నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్ పాఠశాలలో శనివారం రోజు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారుసంక్రాంతి ముగ్గుల తో, రంగవల్లులతో ఆటపాటలతో అలం కరణలతో, గొబ్బెమ్మలతో, భోగి వంటకాలతో భోగి మంటలతో, హరిదాసు సంకీర్తనలతో నాట్యాలతో గాలిపటాలతో కళకళలాడింది. ఈ ఉత్సవాన్ని డైరెక్టర్ పిన్నింట్ ఉపేందర్ రెడ్డి స్వాతి ప్రిన్సిపాల్ బి అపరంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు.

# అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది..

### మణుగూరు రాజీవ్ గాంధీ నగర్ వార్డు దుస్థితి..

**పినపాక ఆర్ సీ జనవరి10, (క్విక్ టు డే న్యూస్).**

రాధిక స్కూల్ పరిసరాల్లోని మురికి కాలువలు పంచాయతీ పాలన వైఫల్యానికి నిదర్శనంగా మారాయని,ప్రజలు వందలసార్లు పంచాయతీ కార్యాలయానికి మొర పెట్టుకున్నా, సమస్య పరిష్కారం కావడం లేదని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న వ్యవస్థాగత దాడి అని అన్నారు. దుర్వాసన, దోమల బెడద, అంటువ్యాధుల ముప్పు రోజురోజుకీ పెరుగుతున్నఅధికారులు కుర్చీలకే పరిమిత మయ్యారు తప్ప, ప్రజలు నివసిస్తూన్న గల్లీల్లోకి రావడం లేదని అన్నారు. పాలకులు కళ్లు మూసుకుని ఉన్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి ఇది ప్రజల సహనం పరీక్షించే చర్యగా మారిందని స్థానికులు కూడా తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారని తెలిపారు. సోమవారం లోపు కాలువలు పూర్తిగా శుభ్రం చేయకపోతే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు, పాలకులకు కుర్చీలే ముఖ్యమా,మణుగూరులో పంచాయతీ వ్యవస్థ పూర్తిగా కుప్ప కూలిందా? అని పిస్తోందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రెండు రోజుల్లో గ డ్రైనేజీ సమస్య ల పై అధికారులు స్పందించకపోతే ప్రజల పక్షాన నిలబడి సమితి సింగారం పంచాయతీని ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, సభ్యులు కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

